ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, జనవరి 3, 2026 పేజీలు: 9



## పల్లెల్లో మళ్లీ మొదలైన కో-ఆప్షన్

# రాజకీయ వేడి





### గత ప్రభుత్వంలో కో- ఆప్షన్ సభ్యులు ఈ ప్రభుత్వంలో కొనసాగుతారా..?

**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్త పాలకవర్గాలు కొలువుదీరిన వేళ, పల్లెల్లో ఇప్పుడు 'కో-ఆప్షన్' సభ్యుల ఎంపిక చర్చనీయాంశంగా మారింది.పంచాయతీ పాలనలో భాగస్వామ్యం వహించే ముగ్గురు కో - ఆప్షన్ సభ్యుల ఎంపికపై అందరి కన్ను పడింది. ?వార్డు సభ్యులతో సమానమైన ప్రోటోకాల్, గౌరవం ఉండటంతో ఈ పదవుల కోసం స్థానిక నాయకుల వద్ద భారీగా పైరవీలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేక కథనం.. ?పల్లె పాలనలో కీలక ఘట్టమైన పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగిసింది. సర్పంచులు, ఉప సర్పంచులు తమ బాధ్యతలను స్వీకరించి అభివ ృద్ధి బాట పట్టారు. అయితే ఇప్పుడు గ్రామాల్లో రెండో విడత రాజకీయ వేడి మొదలైంది. అదే 'కో-ఆప్షన్' సభ్యుల నియామకం. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ముగ్గురు సభ్యులను కో-ఆప్షన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉండటంతో ఆ పదవుల కోసం ఆశావహులు రంగంలోకి దిగారు.

**హెూదా ఉంది.. కానీ ఓటు హక్కు లేదు..!**

?కో-ఆప్షన్ సభ్యులకు గ్రామ సభల్లో, పంచాయతీ సమావేశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది.వార్డు సభ్యులతో సమానంగా వీరికి అధికారాలు, ప్రోటోకాల్ ఉంటుంది.

-మిగతా 2లో..

గ్రామ అభివ ృద్ధికి సంబంధించి



విద్యార్థుల విద్యా సామర్థ్యాల

# పరిశీలిన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



2 లో

# బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములు



- సమయపాలన లేని పర్మిట్ రూములు
- రాత్రి పదిన్నర గంటలు అయినా మూయని వైనం
- అటువైపు కన్నెత్తి చూడని జిల్లా ఎక్సైజ్ శాఖ

2 లో

# పల్లెల్లో మళ్లీ మొదలైన కో-ఆప్షన్ రాజకీయ వేడి

వీరు ఇచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఉంటుంది.
అయితే ఒక ముఖ్యమైన నిబంధన ఏమిటంటే.. వీరు సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు కానీ, ఏదైనా అంశంపై తీర్మానం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు వీరికి ఉండదు.

కేవలం సలహాదారులుగా మాత్రమే వీరి పాత్ర..!

పరిమితం.? సాధారణంగా మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లలో మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు దక్కుతాయి.
కానీ గ్రామ పంచాయతీల్లో నిబంధనలు భిన్నంగా ఉన్నాయి. ఆ ముగ్గురు సభ్యులు ఈ క్రింది వర్గాల నుంచి ఉండాలి.గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని ఎంపిక చేయాలి. మహిళా సంఘాల బలోపేతం కోసం, మహిళా సాధికారత ప్రతినిధిగా ఆమెకు ఒక స్థానం దక్కుతుంది.ప్రభుత్వ కార్యకలాపాలు, జీవోలు, పాలనా పరమైన అంశాలపై పట్టు ఉన్న ఒక విశ్రాంత ఉద్యోగిని సభ్యుడిగా ఎంపిక చేయాలి.దీనివల్ల పంచాయతీ నిర?యాల్లో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుంది.గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ కి భూమిని దానం చేసిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐలకు ఈ మూడవ స్థానాన్ని కేటాయించాలి.

పైరవీల్లో ఆశావహులు..!

?ఈ పదవుల ఎంపికలో స్థానిక సర్పంచ్ , ఎమ్మెల్యేల నిర?యం కీలకం కావడంతో ఆశావహులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. ?
వార్డు సభ్యులుగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన వారు.
ఎన్నికల్లో సర్పంచ్ విజయం కోసం ఆర్థికంగా, అంగబలంతో సహకరించిన అనుచరులు, ?పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు, ?వీరంతా తమకు ఎలాగైనా ఈ గౌరవప్రదమైన పదవిని కట్టబెట్టాలని నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.
గ్రామాల్లో ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై రచ్చబండల వద్ద జోరుగా బెట్టింగ్‌లు, చర్చలు సాగుతున్నాయి.

త్వరలో అధికారిక ఉత్తర్వులు...?

?ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలోనే ఈ నియామక ప్రక్రియ పూర్తి కానుంది. పంచాయతీ నిధులను వినియోగించడం, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ ముగ్గురు సభ్యుల పాత్ర కీలకం కానుంది.ఎంపికైన వారు గ్రామాభివృద్ధికి తోడ్పడతారా లేక కేవలం రాజకీయ పునరావాసంగా ఈ పదవులు మిగిలిపోతాయా అనేది వేచి చూడాలి.

# బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములు

కామారెడ్డి ప్రతినిధి జనవరి 02. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పర్మిట్ రూముల నిర్వాహకులు ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారు. ఉదయం 10 గంటలకే ప్రారంభించి రాత్రి 10:30 గంటలు అయిన మూయడం లేదు సంబంధిత శాఖ అధికారుల అలసత్వమో? లేక పర్యవేక్షణ లేకపోవడం తెలియదు గాని జిల్లా వ్యాప్తంగా పర్మిట్ రూమ్ నిర్వాహకులు ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారు.
బార్‌కు వెళ్తే ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని వైన్ షాప్ పర్మిట్ రూమ్ కి వెళ్లినా మందు ప్రియులకు వైన్ షాపుల యాజమాన్యం షాక్ ఇస్తున్నారు.వాటర్, తినుబండారాలు, గ్లాసులు అధిక ధరలకు అమ్ముతున్నారు. వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొన్ని వైన్స్‌లను చూస్తే ఏకంగా బార్లను తలపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి రూ.లక్షలు గడిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నాసిరకమైన తినుబండారాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతోపాటు శుభ్రత పాటించకపోవడంతో పర్మిట్ రూమ్‌లో చెత్త కుప్పలను తలపిస్తున్నాయి.

పర్మిట్ రూములతో ఇష్టరాజ్యం..?

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుంచి వైన్ షాపుల వద్ద పర్మిట్ రూములకు అనుమతినిచ్చింది. ఈ అనుమతులను అదునుగా భావించిన వైన్ షాప్ యాజమాన్యాలు హోటల్ స్థాయిలో రూములను ఏర్పాటు చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 గజాల స్థలంలోనే వైన్ షాప్ తో పాటు పర్మిట్ రూమ్ నిర్మాణం ఉండాలి. కానీ అందుకు భిన్నంగా కొన్ని ప్రాంతాలలో ఏకంగా 300 నుంచి 400 గజాల స్థలంలో పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు తినుబండారాలను అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టేబుళ్లు, కుర్చీలతో పాటు అన్ని రకాల మాంసాహార, శాకాహార వంటలను విక్రయిస్తున్నారు.

ం మందుబాబుల జేబులకు చిల్లు..?

వైన్ షాప్ యాజమాన్యమే తనకు నచ్చిన వ్యక్తులకు పర్మిట్ రూములను అప్పగిస్తున్నారు. పర్మిట్ రూములలో తినుబండారాలను విక్రయించుకోవడానికి రోజుకు రూ.1800 నుంచి రూ.2వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పర్మిట్ రూమ్ యాజమాన్యం అధిక రేట్లకు అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రూ.13 వాటర్ బాటిళ్‌ను రూ.25కు, ఒక రూపాయి గ్లాసును రూ.5 లకు విక్రయిస్తున్నట్లు మందుబాబులు వాపోతున్నారు. దీంతోపాటు తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వైన్ షాపులలోని పర్మిట్ రూములలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడంతో నాసిరకం ఆహార పదార్థాలు ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాసిరకం నూనె, మసాలాలు వాడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. దీంతోపాటు మద్యం సేవించిన వారు వదిలి వెళ్లిన ఆహార పదార్థాలు, వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, మందు సీసాలు చిందరవందరగా పడి ఉండి పర్మిట్ రూములు దుర్గంధం వెదజల్లుతున్నాయని మందుబాబులు పేర్కొంటున్నారు. హోటల్‌ను తలపించే విధంగా రూములు ఏర్పాటు చేసినప్పటికీ కనీస మరుగుదొడ్ల వసతులు కల్పించకపోవడంతో మందుబాబులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ం పర్యవేక్షణ కరువు..?

ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు నెలనెలా మామూళ్లతో పర్మిట్ రూముల వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధిక ధరలకు విక్రయాలు చేపడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. నెలాఖరుకు తమ మామూళ్లు వస్తుండడంతో ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు..? వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్మిట్ రూములపై నిఘా ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మందు ప్రియులు కోరుతున్నారు.

## విద్యార్థుల విద్యా సామర్థ్యాల పరిశీలన

రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.తరగతి గదిలో విద్యార్థులతో బోర్డుపై గణితశాస్త్ర లెక్కలు వ్రాయించి, వారి విద్యా స్థాయిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థిని నీ అభినందించారు.
విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు.
విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, బోధనా ప్రక్రియను గమనించారు. బోర్డుపై ప్రశ్నలు వ్రాయించి విద్యార్థులతో సమాధానాలు చెప్పిస్తూ వారి అవగాహన స్థాయిని అంచనా వేశారు.
విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర?త సాధించేలా లక్ష్యంగా పెట్టుకుని చదవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి లోపాలను గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికి తీసే విధంగా బోధన సాగించాలని, పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు.అలాగే స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.
కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓ వీణ, డీఈవో రాజు, తహసిల్దార్ ఉమలత, ఎంఈఓ ఆనందరావు తదితరులు ఉన్నారు.

## బీ.ఎడ్, బీ.పీ.ఎడ్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపుతెలంగాణ విశ్వవిద్యాలయ ప్రకటన

**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని జనవరి%--%2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన బీ.ఎడ్, బీ.పీ.ఎడ్ కోర్సుల పరీక్ష ఫీజు గడువును పొడిగించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.బీ.ఎడ్, బీ.పీ.ఎడ్ మొదటి మరియు మూడవ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులతో పాటు బ్యాక్‌లాగ్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఫీజు చెల్లించేందుకు గతంలో నిర?యించిన చివరి తేదీ 29-12-2025 కాగా, ఇప్పుడు ఈ గడువును 16-01-2026 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరీ?త గడువులోపు ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కంట్రోలర్ తెలిపారు

## కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డికి సన్మానం చేసిన ఉప సర్పంచ్



**కమ్మర్ పల్లి జనవరి 2 ప్రజా జ్యోతి.**
కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై అనిల్‌రెడ్డిని నర్సాపూర్ ఉపసర్పంచ్ కట్ట రాజు,తో పాటు వార్డ్ మెంబర్లు లింబ, సర్పంచ్ భర్త రాజశేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజలకు పోలీస్‌శాఖ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా ఈ సన్మానం నిర్వహించినట్లు వారు తెలిపారు.

## జనశాంతి పరిరక్షణకు కఠిన నిబంధనలు

**నిజామాబాద్ ప్రజలు తప్పనిసరిగా పాటించాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి**



**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజా భద్రత ద ృష్ట్యా పలు కీలక నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఐపీఎస్ వెల్లడించారు. ఈ నిబంధనలు జనవరి 1 నుంచి 15 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.ప్రజలకు ఇబ్బంది కలిగించేలా విగ్రహాల ప్రతిష్టాపన నిషేధమని, విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు. అధిక శబ్దంతో డీజేలు వినియోగించరాదని, రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.ఊరేగింపులు, బహిరంగ సభలకు ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరి అని, 500 మందికిపైగా పాల్గొనే కార్యక్రమాలకు 72 గంటల ముందే పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని సూచించారు. మాల్స్, థియేటర్లు, హోటళ్లు తదితర ప్రజా ప్రదేశాల్లో భద్రతా నిబంధనలు, క్యూ విధానం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.డ్రోన్ల వినియోగంపై కఠిన ఆంక్షలు విధించామని, సంబంధిత అధికారుల అనుమతి లేకుండా డ్రోన్లు వాడరాదని హెచ్చరించారు. అలాగే నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని సూచించారు."ఎ" సర్టిఫికెట్ సినిమాలను మైనర్లు చూడటం నిషేధమని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య కోరారు.

# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 02.(ప్రజాజ్యోతి)**

నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమీష్టి క ృషితో జిల్లాను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కొత్త సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివ ృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పీ సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఆర్ఓ తిరుమల, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, హార్టికల్చర్ జ్యోతి, డి వై ఎస్ ఓ వెంకటేశ్వర గౌడ్, పిడి మెప్మ శ్రీధర్ రెడ్డి, డీఈవో రాజు, ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు, భూగర ్జల శాఖ సతీష్, పిడి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, ఇండస్ట్రియల్ లాలూ, బిసి కార్పొరేషన్ , జయరాజ్, ఆడిట్ అధికారి రామక ృష?, తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ను శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణ



**బాన్సువాడ/బీర్కూర్ ఆర్ సి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సరం సందరరేగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ను కలిసి శు భాకాంక్షలు తెలిపిన తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ,ఎత్తొండ మాజీ సొసైటీ అధ్యక్షులు, రైతు సమాఖ్య సిఫా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోమశేఖర్ రావు . ఈ సందరరేగా సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై ఆయనకు వివరించారు.

# రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉంది.

## ఆందోళన చెందవలసిన అవసరం లేదు ఎల్లారెడ్డి ఏడిఏ సుధా మాధురి





**సదాశివనగర్ జనవరి 2 (ప్రజాజ్యోతి)**

రైతులకు సరిపడే యూరియాను సొసైటీల ద్వారా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచిందని యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎల్లారెడ్డి ఏడీఏ సుధా మాధురి అన్నారు. సదాశినగర్ మండల కేంద్రంలోని సొసైటీలో నిల్వ ఉంచిన యూరియా ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు సరిపడే యూరియాను సొసైటీల ద్వారా ప్రభుత్వము వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు సొసైటీల వద్ద టెంటు కుర్చీలు వేసి తాగునీరు ఏర్పాటు చేసి యూరియా అందిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఎంపీడీవో సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఏఈఓ లు శ్రీనివాస్ నాయక్, కవిత సొసైటీ సీఈవో విగ్నేష్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మురుగు కాలువల పరిశుభ్రత

- దోమలతో వ్యాప్తి చెందే రోగాల నుండి గ్రామాన్ని రక్షించడానికి
- పిన్నెకుంట్ల లో బోరుబావిలో మోటారు దించడం





**భిక్కనూరు, జనవరి 2 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం రోజు నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పారిశుద్ధ్య పనులలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రబలుతున్న విష జ్వరాలను ద ృష్టిలో పెట్టుకుని, గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పిన్నకుంట్ల బోరుబావిలో మోటార్ బిగించడం జరిగింది. ఈ మోటార్ నుండి పలుగడ్డ లో ఉన్న ట్యాంకులోకి నీటిని నింపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, వార్డు మెంబర్లు వడ్ల శ్రీనివాస్, అనిల్,రాదా, నర్సింలు,లింగం, శ్యామల, రామస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

చిన్నారులతో కలసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అంగన్వాడి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని, మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సంబంధిత ఐసిడిఎస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## జీవాలకు సరైన సమయంలో టీకాలు వేసుకోవాలి.

**సదాశివనగర్ జనవరి 2 (ప్రజాజ్యోతి)**

జీవాలు గొర్రెలు, మేకలకు సరైన సమయంలో టీకాలు వేసుకోవాలని సదాశివనగర్ పశువైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. మండలంలోని తిమ్మాజివాడి, తుక్కోజివాడి గ్రామాలలో శుక్రవారం జీవాలకు 2100 గొర్రెలకు,3320 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి నివారణ మందులు జీవాలకు వేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. నట్టల నివారణ చేసుకోవడం వల్ల రోగం రోగ నిరోధక శక్తి మరియు ఉత్పాదకత పెరగడం జరుగుతుందని, ప్రతి ఒక్క పెంపకపు దారుడు నట్టల నివారణ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాజి వాడి సర్పంచ్ నందిపేట భవాని సాయిలు, ఉప సర్పంచ్ రవీందర్రావు, తుక్కోజీవాడి సర్పంచ్ దొడ్లే సంగారావు, ఉప సర్పంచ్ రాజయ్య, పశువైద్య సిబ్బంది అహల్య, ఇస్మాయిల్, సాయి గోపాల మిత్ర సిబ్బంది కాశిరెడ్డి, మురళి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



## పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**బిక్కనూరు, జనవరి 2 (ప్రజాజ్యోతి)**భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గాన్ని, సర్పంచి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, వార్డు మెంబర్లను, ముఖ్యఅతిథిగా వచ్చిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ని అంబేద్కర్ సంఘం, మాల సంక్షేమ సంఘ సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించడం జరిగింది. అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు చేపూరి అశోక్, మాల సంఘం అధ్యక్షుడు కదారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నూతన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం





**రాజంపేట జనవరి 02 (ప్రజా జ్యోతి)**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అధికారులు%--%ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి అపర?, తహశీల్దార్ జానకి, ఎంపీడీవో బాలకృష? సూచించారు. శుక్రవారం రాజంపేట రైతు వేదికలో నూతన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మండల స్థాయి శాఖల అధికారులతో పరిచయాలు చేసుకొని, గ్రామస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, తాగునీటి సరఫరా ప్రజలకు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు అధికారులను కోరారు. సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచుల్లో ఎక్కువ శాతం యువతే ఉన్నదని, గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం మండల స్థాయి అధికారులు సర్పంచులకు పూర్తిస్థాయిలో సహకరించాలని, అడ్డంకులు లేకుండా పనులు సాగేందుకు తోడ్పాటు అందించాలని అధికారులను సూటిగా ప్రశ్నించారు. మండల ప్రత్యేక అధికారి అపర? అధ్యక్షతన ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి, తాగునీటి సరఫరా, ఉపాధి పనులు, రహదారులు, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గుర్తింపు నుంచి పూర్తయ్యే దశ వరకు వేగవంతం చేయాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ద్వారా ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం

- గత కొంతకాలంగా పేరుకుపోయిన మురికి కాలువల శుభ్రం
- మురుగు కాల్వల శుభ్రంతోనే గ్రామంలో అభివృద్ధికి శ్రీకారం

**భిక్కనూరు, జనవరి 2 (ప్రజాజ్యోతి)**







బిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో గత మూడు నెలల నుండి చెత్త చెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో, దోమలు ప్రబలి విష జ్వరాలకు ఆనవాలుగా మారుతున్నాయని, ముఖ్యంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు స్వైర విహారం చేయకుండా ఉండడం కోసం శుక్రవారం రోజు నూతన సర్పంచి చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా తొలి అడుగు డ్రైనేజీ వ్యవస్థతో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్చంపేట్‌లో పర్యటించిన ప్రత్యేక అధికారి





**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 2**

నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి వామన్‌రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ చిన్నారులకు అందుతున్న పోషకాహారం, మౌలిక వసతులపై ఆరా తీశారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి ముగ్గుపోసి పనులను ప్రారంభించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్మాణ పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతులు, రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి తుకారం తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

- అనారోగ్యరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
- పర్యవేక్షణ లోపం లేకుండా



**భిక్కనూరు జనవరి 2( ప్రజాజ్యోతి )**

బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఏడు ఉప కేంద్రాలలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో శుక్రవారం రోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు మాధవి, శ్యామల, యాదమ్మ ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మాధన్ హిపర్గా గ్రామంలో గర్భిణీ బాలింతలకు పౌష్టికాహార పంపిణీ

**జుక్కల్ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 2**

డోంగ్లి మండలంలోని మాధన్ హిపర్గా గ్రామంలో శుక్రవారం రోజున గరిణీలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బాచేవారు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా గరిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారంపై అవగాహన లోపం కారణంగా అనేక మంది వివిధ రకాల రుగ్మతలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడమే కాకుండా, ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించేందుకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరూబాయ్ గైక్వాడ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిభాయి పూలే - సామాజిక సేవ

**- జనవరి 3న జన్మదినాన్ని పురస్కరించుకుని**
**- డా.పోలం సైదులు**





**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

19వ శతాబ్దపుకాలంలో బ్రాహ్మణాధిపత్యం కొనసాగుతున్నప్పుడు సమాజంలో బహుజనకులాలకు చెందిన పురుషులు చదువుకోకూడదనే బ్రాహ్మణవాద మతగ్రంధాలు శాసిస్తున్నప్పుడు అలాగే బ్రాహ్మణకులానికి చెందిన మహిళలు సైతం చదువుకోకూడదనిచెప్పే ధర్మశాస్త్రాలున్నప్పుడు ఇక దళితబహుజన మహిళల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అంచనా వేయవచ్చు.నిరక్షరాస్యతతోపాటు అజ్ఞానం,మూఢనమ్మకాలు బహుజనసమాజాన్ని పట్టిపీడిస్తున్న కాలంలో సావిత్రిబాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా ఖండాల ప్రాంతంలో గల శిఖాల గ్రామానికి 5కిలోమీటర్ల దూరంలో గల నయగావ్ గ్రామంలో 'మాలీ' కులంలోని నిరుపేద కుటుంబంలో లక్ష్మీబాయి,ఖండూజీ నవసే పాటిల్ దంపతులకు జన్మించింది.చిన్నప్పటి నుండే సావిత్రిబాయికి ముక్కుసూటితనం ఎక్కువ,అబద్ధమాడకుండా ఉంటూ,ఇతరులను అవమానించడమంటే గిట్టదు,అలాగే చలాకితనం,చురుకుతనం,తెలివితేటలు కలిగిన సావిత్రిబాయి అందరిలో ఆకర్షణగా ఉంటూ 6 సంవత్సరాల వయసునుంచే పొలంపనులు చేయడం,పశుసంరక్షణ,పాలుపితకడం నేర్చుకుంది.తనకు చెరువులో ఈతకొట్టడం అంటే ఎంతో సరదా.1840లో తొమ్మిదిసంవత్సరాల సావిత్రికి పన్నెండేళ్ల జ్యోతిరావుతో పెళ్లి జరిగింది.భర్త సహకారంతో 1841లో విద్యను ఆరంభించిన సావిత్రికి ఎన్నోఅవరోధాలు,అంతరాయాలు ఏర్పడ్డాయి.ఆమె పాఠశాలకు వెళ్లే మార్గమధ్యలో అగ్రవరా?లవారు అక్కసు తీర్చుకోవడానికి ఆమెపై పేడనీళ్లు చల్లేవారు.అందుకే ఒకసంచిలో మరొకజత బట్టలుపెట్టుకొని ప్రాథమికవిద్యను పట్టుదలతో పూర్తిచేయగలిగింది.నిరక్షరాస్యులుగా ఉన్న సావిత్రిబాయి అక్షరాస్యులుగా మారడమే ఆమె చరిత్రలో ఆదర్శమూర్తి కావడానికి దోహదపడిందని చెప్పవచ్చు.సావిత్రిబాయి విద్యను నేర్చుకోవడానికి గల ముఖ్యకారణం,దేశ వెనకబాటుతనానికి గలకారణం జనాభాలో 50శాతమున్న మహిళలు నిరక్షరాస్యులుగా ఉండటమేనన్న సత్యాన్ని గ్రహించిన జ్యోతిరావుపూలే తనభార్యను మహిళలకు విద్యనేర్పించడానికి పూనుకున్నారు.1847లో తన ఆడపడుచు సుగుణభాయ్ తో కలిసి మహర్ దళితవాడలో పాఠశాల ప్రారంభించి ఉపాధ్యాయురాలిగా మారింది.భారతదేశంలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం ఒక విప్లవాత్మకమైన చర్యగా భావించవచ్చు.స్త్రీలకోసం దేశంలోనే ప్రప్రథమంగా పాఠశాల ప్రారంభించి,విద్యావ్యాప్తిద్వారా వారిని దాస్యవిముక్తి చేసేందుకు,కులవివక్షత,సామాజిక దోపిడీని నివారించేందుకు సాధ్యమని పూలేదంపతులు తలిచి కార్యసాధనకు కారకులయ్యారు.దేశంలో మహారుషి కార్వే తొలి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించకముందే,తొలి మహిళాపాఠశాలను నడిపిన మహావ్యక్తి సావిత్రిబాయిపూలే.1848 జనవరి 7న దేశంలో ప్రప్రథమ బాలికల పాఠశాలను పూణేలోని బీట్స్ వాడలో ఏర్పాటుచేసి దానికి ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించారు.1849లో శూద్ర - అతిశూద్రలకు పూణేలోని ఉస్మాన్ షేక్ వాడలో వయోజన పాఠశాల ఏర్పాటుచేసి వారికి విద్యాబోధన చేసినందుకుగాను పూలేదంపతులు ఇంటినుంచి బహిష్కరించబడ్డారు.మహాత్మపూలే స్థాపించిన పాఠశాలలన్నింటిని తీర్చిదిద్ది వాటిని విజయపథంలో నడిపించడంలో సావిత్రిబాయి క ృషి అనన్యసామాన్యమైనదిగా చెప్పవచ్చు.1920నుంచే భారతదేశంలో ఖాదీ ఉద్యమం ప్రారంభమైందని అనుకుంటున్నాము కానీ అంతకుముందే ఖాదీ ధరించి దిశానిర్దేశం చేసింది సావిత్రిబాయిపూలే దంపతులు.ఈమె మహిళలలో చైతన్యం పెంపొందించి,అంటరానితనం నిర్మూలించి,స్త్రీల సమస్యల పరిష్కారంకోసం "మహిళా సేవాసంస్థ"ను ప్రారంభించారు.మకరసంక్రాంతి సందరరేగా మహారాష్ట్ర ప్రజలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం కోసం 1852 జనవరి 14న తిలగుండ్ సమారోహి మహిళా సేవామండలిసంస్థలను ఏర్పాటు చేసింది.సావిత్రిబాయిపూలే తాముస్థాపించిన పాఠశాల బాగోగులను గమనిస్తూ,పాఠశాల వార్షికసమావేశాలను తన ఆధ్వర్యంలోనే జరిపించేవారు.1853 జనవరి 12న అన్నిపాఠశాలలకు కలిపి ఒక బహుమతివేడుక సభను జరిపితే,దీనికి రెండువేలకుపైగా మహిళలు హాజరయ్యారు.ఈ సభలో కలెక్టర్ సతీమణి మిస్సెస్ జోన్స్ తన ప్రసంగంలో పూలేదంపతులను ఎంతగానో ప్రశంసించారు.దేశంలో ఆధిపత్యకులాల అంధవిశ్వాసాల వల్ల,మూఢనమ్మకాల వలన దళితబహుజన స్త్రీలు సమాజంలో అత్యంత కఠినమైన అణచివేతకు గురయ్యేవారు.బాల్యంలో లేదా యవ్వనంలో ఒక స్త్రీ వితంతువయితే ఆమెపై జరిగే అత్యాచారాలకు అంతేలేదు.గరభేతులైన వితంతువులు గరస్రావం చేసుకోవడానికి అనుసరించే పద్ధతులవలన ఒక్కొక్కసారి ప్రాణాలుకూడా వదిలేవారు.గరస్రావం విఫలమైన పరిస్థితులలో మ ృతశిశువులకు జన్మనివ్వవలసి వచ్చేది లేదా జన్మించిన శిశువును హత్యచేయవలసి వచ్చేది.అలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి వితంతువులకు ఆశ్రయమిచ్చేందుకు "బాలహత్య ప్రతిబంధక" గ ృహాన్ని సావిత్రిబాయి నేత ృత్వంలో 1853 జనవరి 28 న పూలే ప్రారంభించారు.ఎవరైనా బాలవితంతువు దురద ృష్టవశాత్తు అత్యాచారానికి గురై బిడ్డకు జన్మనిస్తే ఇక్కడ వదిలివెళ్లేవారు.1873 వరకు ఇక్కడ 66 మంది శిశువులు జన్మించారు.అందులో యశ్వంత్ అనే బాలుడిని పిల్లలులేని పూలేదంపతులు దత్తత తీసుకోవడం గమనార్హం.1863లో అనాధలకు పాఠశాల ఏర్పాటుచేసి విద్యనందించారు.కాశీభాయ్ అనే బ్రాహ్మణ వితంతువు కుమారుని 1874లో పూలే దంపతులు దత్తత తీసుకున్నారు.1876 - 77లో మహారాష్ట్రలో కరువు ఏర్పడి ప్రజలు ఇక్కట్లుపడుతున్నప్పుడు 52 ఉచిత భోజన వసతిగ ృహాలను ఏర్పాటుచేసి నిరాశ్రయులకు ఆరాధ్యదేవతలుగా మారారు.సావిత్రిబాయి నిస్వార్థసేవ వలన కేవలం శూద్ర,అతిశూద్ర సమాజంలోనే గాక యావత్ మహారాష్ట్ర సమాజంలో ఆమె పేరుప్రఖ్యాతులు మారుమ్రోగాయి.ఆమే సామాజిక సేవకు సహాయమందించేందుకు పలువురు ముందుకు వచ్చారు.కానీ ప్రశంసలతోపాటు విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది.వీధుల్లోకి వచ్చి అంటరాని బాలికలకు విద్యనేర్పడం చెడ్డపని అని,సమాజాన్ని అల్లకల్లోలంచేస్తూ ధర్మవిరుద్ధంగా ప్రవర్తిస్తుందని అగ్రవరా?లవారు గగ్గోలుపెడుతూ,సావిత్రిబాయిని సమాజం నుండి బయటికి వెలివేయాలని బాహాటంగానే చెప్పేవారు.కానీ స్త్రీవిద్య,సమాజసేవ అనే ఉన్నతలక్ష్యాల ముందు వారివిమర్శలు నిలువలేదు. 1890లో 63 ఏళ్ళ వయసులో మహాత్మపూలే మరణించాక తానే స్వయంగా చితికి నిప్పు అంటించి తనభర్త చెప్పినమాటలను గుర్తుచేసుకుని తనభర్త కన్న కలలను సాకారం చేయడానికి సంస్థలన్నింటినీ నడిపేబాధ్యత స్వీకరించి,వాటిని అభివ ృద్ధి పథంలోకి నడిపించిండం ఆమే ధైర్యానికి నిదర్శనమని చెప్పకతప్పదు.1896లో మహారాష్ట్రలో వచ్చిన భయంకరమైన కరువువలన ప్రజలు ఆకలితో అలమటిస్తున్నప్పుడు పునరావాస కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని మహారాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది.1897లో పూణేలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు తాను ప్రత్యక్షంగా పాల్గొని వ్యాధిగ్రస్తుడైన పిల్లలకు సేవచేస్తూ పాండురంగ బాలాజీ గైక్వాడ్ అనే మాండ్వా గ్రామస్తుడైన బాలుడి ద్వారా ప్లేగువ్యాధి బారినపడి 1897 మార్చి 10న మరణం పొందారు.ఈ తేదీని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయిపూలే గౌరవార్థం శతవర్ధంతి సందరరేగా "తపాలా బిళ్ళను" ముద్రించడం ఒక్కేత్తయితే సావిత్రిబాయిపూలే అభిమానులు "బోధిసత్వ రాష్ట్రమాతగా" అభివరి?ంచారు.ఆమే లక్ష్యనెరవేరణకు ఎన్ని అవరోధాలు ఎదురైనా ఏమాత్రం చలించని మహాసాధ్వి,మానవసేవయే మాధవసేవ అనేవిధంగా తనజీవితాన్ని త్యాగంచేసిన గొప్ప మహిళమూర్తిగా నిలిచింది.సమాజం,కుటుంబ బహిష్కరణ నడుమ సావిత్రిబాయి మహిళావిద్య ఉద్యమాన్ని సాహసోపేతంగా నడిపించి విజయం సాధించినందుకు నేడుమహిళలు,దళితబాలికలనే తారతమ్యం లేకుండా సమస్త మహిళాలోకం ఆమేను ఆదర్శంగా తీసుకుంటూ,పోరాటపఠిమతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆశిద్దాం.

## పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్ పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండలంలో ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గ్రామంలో పెన్షన్ తీసుకుంటన్న ప్రతి ఒక వ్యక్తికి ఆటో సదుపాయంతో పాటు టిఫిన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం గ్రామంలోని పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు అందించినట్లు సర్పంచ్ తెలిపారు.ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్న సర్పంచ్ ను దింతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్



**రాజంపేట జనవరి 02 (ప్రజాజ్యోతి)**

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హామీ ఇచ్చారు. రాజంపేట మండలంలో వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కుటుంబాలను ఆయన స్వయంగా కలిసి పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధితుల పక్షాన నిలబడి సహకారం అందిస్తారని తెలిపారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే నూతనంగా ఎన్నికైన రాజంపేట గ్రామ సర్పంచ్ దుబ్బం శ్రీకాంత్ను కలిసి గ్రామంలో ఉన్న సమస్యలు, అభివ ృద్ధి అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివ ృద్ధికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 2**

మద్నూర్ మండలంలోని సొసైటీ మరియు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి రాజు, మండల స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందరరేగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా ఎరువు అందుబాటులో ఉంచాలని దుకాణదారులకు సూచించారు.ప్రతి ఎరువుల దుకాణం వద్ద తప్పనిసరిగా స్టాక్ బోర్డు, ధరల పట్టిక స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర?యించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే సొసైటీలో రెండు రోజుల్లో యూరియా స్టాక్ అందుబాటులోకి వస్తుందని అధికారులకు తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, సొసైటీ సీఈఓ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.



## గాంధారిలో నూతన గిరిజన సర్పంచులకు సన్మానం, పోడు భూముల సమస్యపై అవగాహన





**గాంధారి జనవరి 2( ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం, నూతనంగా ఎన్నికైన గిరిజన సర్పంచులను ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు బొట్టు మోతిరం నాయక్ సన్మానించారు. ఈ సందరరేగా, ఆయన మాట్లాడుతూ, "గ్రామాల అభివృద్ధి కోసం మీరు కృషి చేయడం, ప్రజా సమస్యలను సమర్థంగా పరిష్కరించడం చాలా ముఖ్యమైంది. మీరు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావాలని" అభిప్రాయపడ్డారు. అలాగే, ఈ నెల 8వ తేదీన పోడు భూముల కమిషనర్ వారి బృందం గాంధారి మండలానికి పర్యటించనున్నట్లు తెలిపారు. "ఈ సమయంలో, పోడు భూముల సమస్యలను మీ గ్రామాలలో, మీ తండాల్లో ముందుండి పరిష్కరించాల్సిన బాధ్యత మీకున్నది. ఈ సమస్యలపై మీ ముఖ్యమైన పాత్ర వహించాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దశరథ్, అధ్యక్షులు జగ్మల్, కోశాధికారి సర్దార్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్, యూత్ అధ్యక్షులు సురేందర్, పి. ఈ. టీ. బాల, గణేష్ నాయక్, మహేందర్, రాథోడ్ నెహ్రూ, రాందాస్, ప్రకాష్, సంతోష్, మిథ్య, జైత్రం తదితర నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యువత.. ఉద్యమిస్తేనే బీసీ 'ఏ సాధ్యం

## - డాక్టర్ భట్టు విఠల్, ముదిరాజ్

**గాంధారి జనవరి 2, (ప్రజాజ్యోతి)**

ముదిరాజ్ జాతి చైతన్యంలో యువత భాగస్వామ్యమై ఉద్యమిస్తేనే బీసీ 'ఏ' సాధ్యమని ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. టీఏంఎంఎస్ యువజన విభాగం కార్యవర్గం ప్రమాణ స్వీకార సమావేశంలో ముఖ్యఅతిథిగా మాట్లాడిన డాక్టర్ భట్టు విఠల్, తెలంగాణ ఉద్యమం తరహా ముదిరాజ్ యువతా ఉద్యమాన్ని ఉత్సాహంగా కొనసాగించి, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడిని పెంచితేనే తమ హక్కులు సాధించగలమని స్పష్టం చేశారు."ఓటు హక్కు"తోనే జాతికి రాజ్యాధికారం సాధ్యమని, యువత తమ ఓటు హక్కును సానుకూలంగా ఉపయోగించి భవిష్యత్తు తరాలకు జాతికి నాయకత్వం అందించే అవకాశం ఉందని చెప్పారు. యువత సంఘటితమయ్యేలా వారికి ప్రత్యేకంగా అర్జెంటుగా ప్రభుత్వ అభివృద్ధి చర్యలు అవసరమని హెచ్చరించారు. అదే విధంగా, సామాజిక చైతన్యంతో, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ముదిరాజ్ యువత తమ హక్కులు సాధించాలని సూచించారు. మైనార్టీ సామాజిక వర్గాల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, ముఖ్యమంత్రి గత హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీ అమలు లేకపోతే, ముదిరాజ్ యువత గల్లీల నుండి అసెంబ్లీ వరకూ పాదయాత్ర చేస్తూ, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీవో నెం: 15 ను వెంటనే అమలు చేయాలని, జిల్లా కలెక్టర్,



కార్యాలయాల ముట్టడికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ యువత తమ హక్కుల కోసం ప్రతీ ఒక్కరు ఉద్యమం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజు, మండల అధ్యక్షులు రెడ్డి రాజులు, వార్డు సభ్యులు లైన్ రమేష్, మార్కెట్ కమిటీ సభ్యులు సంగని బాబా, జిల్లా నాయకులు బాలయ్య, రవి ముదిరాజ్, పట్టణ యువత కమిటీ సభ్యులు, మండల మహాసభ కార్యవర్గం సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ఒకే మాట, ఒకే బాట" అనే నినాదంతో ముదిరాజ్ యువత ఐక్యంగా ఉద్యమం చేయాలని పిలుపు ఇచ్చారు. రాజ్యాంగ బద్ధంగా హక్కులు సాధించేందుకు, యువత ఉత్సాహంగా ఉద్యమించాల్సిన సమయం వచ్చినట్లు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు.

## మంగ్లూర్ గ్రామ అభివృద్ధి పనులపై చర్చ

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 2**

నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామంలో సర్పంచ్ నర్మల రాజు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. వార్డు మెంబర్లు తమ తమ వార్డులకు సంబంధించిన సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని సర్పంచ్ నర్మల రాజు హామీ ఇచ్చారు. అలాగే తన పదవీకాలంలో గ్రామంలో పుట్టే ప్రతి శిశువుకు రూ. 5000 ఆర్థిక సహాయం అందజేస్తానని సర్పంచ్ ప్రకటించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీతో పాటు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## గాంధారి మండలంలో మొరం టిప్పర్ల సీజ్

## ఎస్ఐ ఆంజనేయులు

**గాంధారి జనవరి 2, ( ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని సర్వాపుర్ గ్రామ శివారులో అక్రమంగా మొరాన్ని రవాణా చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ అనుమతి లేకుండా సీతాయి పల్లి, వెంకటాపూర్ తండా శివార్లు నుండి వేర్వేరు గ్రామాలకు మొరాన్ని వ్యాపారం కోసం తరలిస్తున్న సీతాయి పల్లి గ్రామానికి చెందిన రోడ్డోళ్ల గంగాధర్ అనే వ్యక్తి నాలుగు మొరం టిప్పర్లను గాంధారి ఎస్. ఐ ఆంజనేయులు సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, "ప్రభుత్వ అనుమతితో మాత్రమే వనరుల రవాణా చేయాలి. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల అమలు పై సమీక్ష





**గాంధారి జనవరి 2,( ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో, నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్ డి ఆర్ డి ఓ కామారెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా, సర్పంచ్ తన నూతన పదవిలో గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలని, అలాగే ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకురావాలని నిర?యించుకున్నారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ గృహాలు, మంచినీటి సరఫరా, ఉపాధి హామీ పథకం వంటి కీలక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్థాయి ప్రాజెక్టులలో ప్రజల భాగస్వామ్యంతో వాటిని విజయవంతంగా అమలు చేయడం తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాలకవర్గానికి ఘన సన్మానం



**రాజంపేట జనవరి 02 (ప్రజా జ్యోతి)**



రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకవర్గాన్ని మండల్ పరిషత్ ప్రైమర్ స్కూల్ శివాయిపల్లి ప్రిన్సిపల్ వికాంత్, ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ బక్కి సంధ్యా బాలరాజ్, ఉప సర్పంచ్ జిల్లెల సాయి రెడ్డి, వార్డు మెంబర్లను సన్మానించి గ్రామ అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ సంధ్యా మాట్లాడుతూ, గతంలో తాను ఉప సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. ప్రైమరీ స్కూల్‌ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు పాలకవర్గం అంతా కలిసి పనిచేస్తుందని తెలిపారు.

# నర్సింగ్ రావుపల్లిలో ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 2**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావుపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గ ఎన్నిక శుక్రవారం సజావుగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మత్తమాల మహేశ్‌ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా భాగయ్యను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా బోట్ల జ్ఞానేశ్వర్, కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారిగా రాజారాంను నియమించారు.

అలాగే సంఘ సభ్యులుగా మారుతి, రాజు, గంగారం, రాజు, హన్మండ్లు, అంజయ్యలను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు సంఘ అభివృద్ధి, ఐక్యతతో పాటు ముదిరాజ్ సంఘానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో సంఘ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమని వారు కోరారు.



# మరణ మృదంగాలుగా రహదారి

**- రోడ్డు నిబంధనలు నీటి మీద రాతలేనా**
**- పెద్ద వాహనాల మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనదారుల ప్రాణాలు గాల్లో**
**- రాత్రిపూట ప్రయాణించాలంటే జంకుతున్న వాహనదారులు**

**భిక్కనూరు, జనవరి 2 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండల కేంద్రానికి కూత వేటు దూరంలో 44వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న శ్రీవల్లి పెట్రోల్ బంక్ లో చల్మెడ గ్రామానికి చెందిన శేఖర్ పనిచేస్తున్నాడు. స్థానికుల సమాచారం ప్రకారం కర్రీ కోసం స్కూటీ పై వెళ్తున్న అతన్ని నిజామాబాద్ వైపు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# సర్పంచుల నూతన కార్యవర్గం ఎన్నిక

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 2**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరూ కలిసి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సర్పంచుల ఫోరాణి ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. భీంగల్ మండల సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక, భీంగల్ మండలంలోని గ్రామాల సర్పంచ్లందరూ సమావేశమై భీమ్గల్ మండల సర్పంచ్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా పిప్రి సర్పంచ్ అరిగేల జనార్ధన్, ఉపాధ్యక్షుడిగా పెద్దమ్మ కాడి తండా సర్పంచ్ బుక్యా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ సర్పంచ్ అశోక్, కార్యదర్శిగా చెంగల్ సర్పంచ్ రాజు, కోశాధికారిగా బాబాపూర్ సర్పంచ్ సమీర్, అధ్యక్షులుగా దేవేందర్ అరవింద్, ముఖ్య సలహాదారులుగా రాజిరెడ్డి, జనార్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచులు తెలిపారు. సర్పంచుల మధ్య ఐక్యత,



సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన పౌరాణి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పారదర్శక పాలన అందించడంతో పాటు ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక కావడంతో గ్రామపంచాయతీల అభివృద్ధిపై ఆశలు పెరిగాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 2**

నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలోఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అండ్ ఇంటర్నేషనల్ సోషల్ అండ్ జస్టిస్, షైన్ ఫౌండేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు భీమ్ గల్ పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమంలో అనేకమంది యువకులు పాల్గొని అమూల్యమైన రక్తాన్ని దానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రిసిటీ ఏ ఈ తోట రాజేశ్వర్ స్థానిక సీఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ఎస్సై తిరుపతి రియాజ్ మలి ఫరూజ్ ఎంవీ రంజిత్ రెడ్డి ఎంవీ సాగర్

మరియు వర్ష అంజుమన్ ప్రెసిడెంట్ అంజుమల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు చరణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకుడు భూషణ్ బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బద్రి నర్సయ్య కాంగ్రెస్ నాయకుడు జుబేర్ జహీద్ హుసేన్ మాజీ వార్డ్ మెంబర్ జావీద్









## మహాదేవ్ పల్లిలో బైక్ స్కిడ్ - 108 అంబులెన్స్ తరలింపు

**గాంధారి జనవరి 2,( ప్రజాజ్యోతి)**



గాంధారి మండలంలోని మాధవ్ పల్లి గ్రామంలో శుక్రవారం ఒక విషాద ఘటన చోటు చేసుకుంది. విలేజ్ దగ్గర బైక్ స్కిడ్ అయ్యి, ఒక వ్యక్తి పడిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న వారు 108 అంబులెన్స్ కి కాల్ చేశారు. గాంధారి అంబులెన్స్ స్పందించి, అత్యంత వేగంగా అక్కడికి చేరుకుంది. పేషెంట్ కరిష్మా (25) మరియు చిన్న పాపను అంబులెన్స్ లో తీసుకొని గవర్నమెంట్ సి హెచ్ సి హాస్పిటల్ కి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి స్థిరపడి, హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది. ఈ సంభవంలో ఈఎంటీ కమలాకర్, పైలట్ ప్రకాష్ గౌడ్ అంబులెన్స్ లో ఉన్నారు. ప్రజలు అంబులెన్స్ సేవలను సమయానికే పొందడంతో, తమ జీవితం కాపాడుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**నాగిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని అయ్యప్ప మాలాధారులు 48 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. శుక్రవారం మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములు యాత్రకు బయలుదేరారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం అయ్యప్ప స్వాములు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో శబరిమల యాత్రకు బయలుదేరారు. అయ్యప్ప స్వాములను హైదరాబాద్ లో నాగిరెడ్డిపేట మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. శబరిమల బయలుదేరిన వారిలో స్వాములు వంశీకృష? గౌడ్, వేణు,నితీష్, శివ,రవి,మహేష్,సంజీవరెడ్డి,రవి,సంతోష్ ఉన్నారు.

## ఆన్లైన్ గేమింగ్ ప్రేమ మోసాలపై అవగాహన

## రామారెడ్డి ఎస్సై రాజశేఖర్

**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)**

సైబర్ నేరాలు. అన్లైన్ గేమింగ్స్. మైనర్ డ్రైవింగ్. ప్రేమలు మోసాల పై రామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశానుసారం రామారెడ్డి సబ్ఇన్స్పెక్టర్ పి.రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సైబర్ నేరాలు టోల్ ఫ్రీ 1930 అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని సెల్ ఫోన్స్ యూట్యూబ్,ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, మహిళలపై జరుగు నేరాలు మహిళల అక్రమ రవాణా ఫై

పిసి.రాజేందర్ అవగాహన కల్పించారు. షీ టీమ్ సెల్ నంబర్ 8712686094

పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ హెచ్ సి యు.శేషరావు, పిసి.సాయిలు,మాటలు పాటలు ద్వారా అర్థమయ్యే విధంగా కార్యక్రమం చేయడమైనది జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ జి.వేణు మాధవ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బాజిరెడ్డి గోవర్ధన్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**నిజామాబాద్ రూరల్ జనవరి 2 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వూరి సంతోష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆవదూత గంగాధర్, బీఆర్ఎస్ నాయకుడు బాదాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ సమీపిస్తున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీకి కీలకమని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటే బీఆర్ఎస్ శ్రేణులు అంతా కలిసికట్టుగా పనిచేసి, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో మద్దతు అందించాలని సూచించారు. ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## చీమన్‌పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు





### గ్రామాభివృద్ధికి సహకరించాలని తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సైలకు వినతి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం మండల తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు, ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, ఎస్సై జె. రామక ృష?లను మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ భేటీలో చీమన్‌పల్లి సర్పంచ్ కళ్లెం నర్సయ్య, ఉపసర్పంచ్ ఏనుగు రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నాగపురం రాజు, లావణ్య, మాలవత్ గణేష్, బషీర్ రాజు, భూక్య సంతోష్, ఎల్లయ్య, మంకు మధుకర్ రెడ్డి, సులోమాను శంకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులను కోరింది. దీనికి



స్పందించిన అధికారులు చీమన్‌పల్లి గ్రామ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# కోతుల బెడదకు చెక్ పెట్టాలని నిర్ణయం

## చందాలతో కోతులను పట్టించేందుకు సిరికొండ గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 2 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకూ పెరుగుతుండటంతో గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో విస్తరిస్తున్న కోతుల గుంపుల వల్ల పంటలు ధ్వంసం కావడంతో పాటు ఇళ్లపై దాడులు, వస్తువుల ఎత్తుకెళ్లడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమావేశంలో సభ్యులు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో గ్రామస్తులే స్వయంగా చర్యలు చేపట్టాలని నిర?యించారు.

దీంతో ప్రతి ఇంటి నుంచి చందాలు వసూలు చేసి కోతులను పట్టించే ఏర్పాట్లు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, గ్రామ సంఘాల పెద్దమనుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కోతుల బెడదకు తాత్కాలికం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సమావేశంలో నిర?యించారు.



## ప్రభుత్వ పథకాల సమీక్ష సమావేశం



**మాచారెడ్డి, జనవరి 02. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల ప్రత్యేక అధికారి డి రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపిబాబు అధ్యక్షతన నూతన సర్పంచ్ మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ గృహాలు, మంచినీటి సరఫరా, ఉపాధి హామీ పథకం, ఇతర అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన, వాటి అమలు గురించి విశ్లేషణ, పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావు ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సాయన్న, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్త నాయకులకు గ్రామసంఘం సన్మానం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 2**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని పిప్రి సర్పంచ్, ఉపసర్పంచ్ గా నూతనంగా ఎంపికైన లీడర్లను మహిళా సమాఖ్య గ్రామ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. గ్రామసంఘం అధ్యక్షురాల్లు దుర్గి లక్ష్మీ, లక్ష్మీ ఆధ్వర్యంలో సర్పంచ్ అరిగేల జనార్దన్, ఉపసర్పంచ్ పతాని జేమ్స్ లను పూల మాల, శాలువా తో సత్కరించారు. ఈ సందర్బంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కొరకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలు ఏ సమస్యలు వచ్చిన దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. సన్మానం చేసిన మహిళా సంఘం సభ్యులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ సీసీ గడాల రఘుపతి, కార్యదర్శి శేఖర్, మహిళా సంఘం ప్రతినిధులు సువర?, లక్ష్మి, రాజలక్ష్మీ, వీణరాణి, సీఏ లు రౌతు నిరోషా, విశాల ఇతర మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్ల నిర్మాణం కొరకు రైతులు ముందుకు రావాలి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి2**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ లు నిర్మించుకునేందుకు ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాబాపూర్ గ్రామంలో రూ 70 వేయిలతో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే షెడ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ నిర్మించుకునేందుకు రూ 70 వేయిలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు షెడ్ల నిర్మాణం కొరకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఏపీవో నర్సయ్య, సర్పంచ్ అమీర్, ఉపసర్పంచ్ మంద గోవర్ధన్, వార్డ్ సభ్యులు గంగబాపు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీకి ధైర్యం చెప్పిన బిఆర్ఎస్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మాజీ ఎంపీపీ తోట రాజన్న ఆరోగ్య పరిస్థితిని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ శుక్రవారం స్వగ్రామమైన రావుట్లలో మర్యాదపూర్వకంగా పరామర్శించారు. తోట రాజన్న ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యం నూరిపోశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ తోట రాజన్న త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ తరఫున అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్కోల్ భూషణ్ రెడ్డి, న్యావనంది గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్, నందు, రఘు తదితరులు పాల్గొని తోట రాజన్న ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. తోట రాజన్న త్వరితగతిన పూర్తిస్థాయిలో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



# కొండాపూర్ నూతన ప్రజాప్రతినిధులకు వడ్డెర సంఘం ఘన సన్మానం

**గ్రామాభివృద్ధికి కలిసి పనిచేద్దాం: సంఘం నాయకుల పిలుపు**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మానస శ్రీధర్, ఉపసర్పంచ్ నాగుల రాజేశ్వరి గౌడ్‌తో పాటు వార్డు సభ్యులను శుక్రవారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మానస శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ నాగుల రాజేశ్వరి గౌడ్ కూడా గ్రామాభివృద్ధికి వడ్డెర సంఘంతో పాటు అన్ని కుల, వర్గాల సహకారంతో ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు



**ఇందల్వాయి, జనవరి 02,( ప్రజాజ్యోతి న్యూస్ ):**
రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల నందు ఇందల్వాయి పోలీస్ ల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు రోడ్డు ప్రమాదాల వలన జరిగే నష్టాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైబర్ నేరాల పట్ల అవగాహన సమాజంలో జరుగుతున్న అనేక నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని సీఐ కే. వినోద్ శుక్రవారం అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాత్యాల గురించి విద్యార్థినులకు అవగాహనా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సై సందీప్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినియులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్ అధ్యక్షతన నూతన పాలకవర్గం సమావేశం.



**రెంజల్, జనవరి 02(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని నీల గ్రామంలో సర్పంచ్ యోగేష్ అధ్యక్షతన నూతన పాలకవర్గం గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యోగేష్ మాట్లాడుతూ గ్రామంలో గల సమస్యలు వాటి పరిష్కారానికై చర్చించడం జరిగిందని అలాగే గ్రామపంచాయతీ యొక్క లావాదేవీల గురించి కూడా చర్చించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఉప సర్పంచ్ గైని సుభద్ర వార్డ్ మెంబర్లు సద్దాం, అశోక్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్.

**రెంజల్, జనవరి 02(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో గల పాఠశాలను సర్పంచ్ జ్యోతి కార్తీక్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో గల సమస్యలను పాఠశాల సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. అనంతరం మొదటిసారిగా పాఠశాలకు వచ్చినటువంటి సర్పంచుకు పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బంగారు పుస్తెల తాడును మెడలో నుండి అపహరించిన గుర్తు తెలియని వ్యక్తి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 2 (ప్రజా జ్యోతి)**



సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన పెండ్లి బుచ్చవ్వ శుక్రవారం గ్రామ సరిహద్దులోని శ్రీరామ కుంట సమీపంలో తన వ్యవసాయ భూమిలో పనులు చేసుకుంటుండగా దుండగుడు దోపిడీకి పాల్పడ్డాడు. మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడని
ఈ ఘటనపై బాధితురాలు బుచ్చవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై జె. రామక ృష? తెలిపారు. దుండగుడిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని, పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టి పోలీస్ బ ృందాలు గాలింపు చర్యలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పోషకాహారం అందించాలి

## సర్పంచ్ హేమలత



**ఇందల్వాయి, జనవరి 02,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
మండల కేంద్రంలోని గౌరవం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ ఆహారం, గుడ్లు, పాలు,తదితర పోషకాహారాలు క్రమం తప్పకుండా అందించాలని సర్పంచ్ ఇమ్మడి హేమలత, గోపి శుక్రవారం అధికారులను కోరారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యం పోషణ, విద్య,ఎంతో ముఖ్యమని పేర్కొంటూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందే సౌకర్యాలు ప్రతి పిల్లవాడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం నాణ్యంగా అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ భవిష్యత్తు చిన్నారులే కావడంతో వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. అంగన్వాడి కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుకు ఘన సన్మానం.

**రెంజల్, జనవరి 02(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల సర్పంచ్ సువాసిని నితిన్ ను గ్రామంలోని గోసంగి కులస్తులు శుక్రవారం రోజున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామంలో గల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు . అనంతరం సన్మానం చేసిన కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాజు, గంగాధర్,అశోక్, గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, సాయిలు, సురేష్,గోవింద్, శివరాం,గంగాధర్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

